## సర్ సర్వేను పరిశీలించిన తహసిల్దార్..



పొన్నూరు జూన్ 26 .,:గుంటూరు జిల్లా పొన్నూరు మండల తహసీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. బి ఎల్ వో లు తమకు అప్పగించిన పోలింగ్ స్టేషన్లో పరిధిలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పారదర్శకంగా వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మనకు అప్పగించిన బాధ్యతను ప్రతిబిఎల్వో అంకితభావంతో, చిత్తశుద్ధితో, నూరు శాతం పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పొన్నూరు రూరల్ మండలంలో చింతలపూడి గ్రామంలో కొన్ని పోలింగ్ చేసిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ మందకొడిగా సాగుతున్న నేపథ్యంలో గ్రామంలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. చింతలపూడి గ్రామంలో నాలుగు పోలింగ్టేషన్లో ఉన్నాయి. నలుగురు బిఎల్వోలలో ఇరువురు ప్రసూతి సెలవు పై వెళ్లడంతో అక్కడ ఎన్యుమరేషన్ నిర్వహించడం కొంత ఆలస్యమైంది. దీంతో తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తహసిల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ షేక్ కరిముల్లాను, మరి కొంతమంది చురుగ్గా పనిచేసే సిబ్బందిని, వీఆర్వోలను అక్కడికి పంపి ఎనిమినేషన్ ఫారాల పంపిణీ చేసే విధంగా ఆదేశించారు. మామిళ్ళపల్లి గ్రామంలో ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ మందకోడిగా సాగుతుండడంతో అక్కడికి కూడా కొంతమంది చురుకైన వీఆర్వోలను పంపించి చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఫారాలు పంపిణీ పూర్తయిన తర్వాత, తక్షణమే ఓటర్ల దగ్గర నుంచి పూర్తి చేసిన ఫారాలను తీసుకుని డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు. ఓటర్లు కూడా ఫారాలను క్షుణ్ణంగా చదివి తప్పులు లేకుండా వివరాలను చక్కగా నమోదు చేసినట్లయితే కార్యక్రమం సులువుగా వేగవంతంగా ముందుకెళ్లే అవకాశం ఉంటుందని చెప్పారు. ఓటర్లు బి ఎల్ ఓ లకు సహకరించాలని తద్వారా స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు.

## ఈనెల 27వతేది నుండి 30వతేది వరకు స్వామి వారి కళ్యాణం

రేపల్లె జూన్ 26 ఇసుకపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత చెన్నమల్లేశ్వర స్వామి ప్రయాహనిక దీక్షా కళ్యాణం ఈ నెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి డి వెంకట అప్పలచార్యులు తెలియజేశారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ 28న హోమం రాత్రి 8 గంటలకు శ్రీ స్వామి వార్ల దివ్య కళ్యాణం స్వామివారికి రాష్ట్ర మంత్రి సత్య ప్రసాద్ జరుగుతుందని భక్తులు పాల్గొని స్వీకరించాలని కోరారు

## లక్షెట్టిపేటలో గ్రామ ఓటరు నమోదు సర్వే నిర్వహణ.. గ్రామ సర్పంచ్ కోట్నాక్ వనిత--భగవంతరావు...

ఖానాపూర్ నియోజకవర్గం జూన్ 26;ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం లక్షెట్టిపేట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ ఓటరు నమోదు సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కోట్నాక్ వనిత--భగవంతరావు ఆధ్వర్యం వహించారు.సర్వే సందర్భంగా గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ఎమ్మార్వో, గ్రామ ప్రజలు పాల్గొని సర్వేను విజయవంతంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు కూడా అధికారులకు సహకరిస్తూ అవసరమైన వివరాలను అందించారు.



## ప్రధాన పంట కాలువల అభివృద్ధి పనులు ప్రారంభించిన - ధూళిపాళ్ళ

పొన్నూరు జూన్ 26. :గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని మామిళ్ళపల్లి గ్రామ గ్రామ శివారు లో గల జాగర్లమూడి ట్యాంక్ (పెద్ద కాలువ) పూడిక తీత అభివృద్ధి పనులనురూ .3.25 లక్షల ఇరిగేషన్ ఇంప్రూవ్మెంట్ అండ్ స్ట్రెంథిగ్ నిధులతో శుక్రవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందుగామామిళ్ళపల్లి గ్రామంలోని భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించడం ద్వారా నీటి ప్రవాహం నిరంతరాయంగా సాగి, ప్రతి ఎకరాకు సాగునీరు సకాలంలో అందే అవకాశం ఏర్పడుతుంది. అలాగే మురుగునీరు నిల్వ లేకుండా పారి పోవడంతో పంటలకు నష్టం తగ్గి, రైతులకు గణనీయమైన ప్రయోజనం చేకూరనుంది.ఈ పనుల ద్వారా కాలువల్లో నీటి ప్రవాహం సజావుగా జరిగి, సాగునీటి సరఫరా మెరుగుపడటంతో పాటు మురుగునీటి పారుదల సమస్యలు కూడా తగ్గనున్నాయిరైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతుంది.రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పంటల నుంచి మార్కెటింగ్ వరకు ప్రతి దశలో రైతుకు మద్దతుగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. రైతు కుటుంబాల భవిష్యత్తు బలోపేతం కావాలంటే స్థిరమైన విధానాలు అవసరమని, ఆ దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంగం డెయిరీ చైర్మన్ శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారు, పొన్నూరు నియోజకవర్గ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, రాష్ట్ర యస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ , పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, నీటి సంఘం ఐజ అధ్యక్షులు గనిపిశెట్టి రామకృష్ణ, వాణిజ సొసైటీ చైర్మన్ సౌపాటి వెంకట్రావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చలమశెట్టి సీతారామయ్య, పొన్నూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మొవ్వ వెంకట కృష్ణ , నీటి సంఘ అధ్యక్షులు సూరిశెట్టి రామయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చిలమకూరి వెంకటేశ్వర రావు, జనసేన పార్టీ అధ్యక్షులు అంబల శివరామ క్రిష్ణ, ఇక్కుర్తి అంకమ్మ, సుధా కాళిదాస్, దోనె రాంబాబు , అల్ల శివయ్య, చిలమకూరీ అంకమ్మ, సుధాకర్, సంబంధిత శాఖ అధికారులు,వివిధ గ్రామ పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.”



## అరకు పార్లమెంటు అబ్జర్వేషన్ టీం మెంబర్ గా పివిఎస్ అప్పారావు నియామకం



రాజవొమ్మంగి, జూన్ 26 : మండలం నుంచి జనసేన పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయడంలో భాగంగా అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ స్థాపించినప్పటి నుండి జనసేనలో పార్టీకి సేవలు అందించిన 28 మందిని గుర్తించి జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీని ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఆధ్వర్యంలో బుధవారం జనసేన పార్టీ ప్రకటించింది. దీనిలో భాగంగా రాజవొమ్మంగి గ్రామానికి చెందిన సీనియర్ జనసేన పార్టీ నాయకులు పివీఎస్ అప్పారావు ను అబ్జర్వేషన్ టీం లో నియమించడం జరిగింది. ఈ కమిటీ అరకు పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీ స్థాపించిన తొలినాళ్ల నుండి జనసేన పార్టీ కోసం అంకిత భావంతో ఇష్టపడిన నాయకులు, సాదక్స్, జన సైనికుల సమాచారం సేకరిస్తారు. ఈ కమిటీ పార్లమెంట్ నుండి గ్రామ స్థాయి వరకు, అలాగే వివిధ విభాగాలలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారికి, వారి ఆసక్తికి తగిన విధంగా వారి నుండి దరఖాస్తులను స్వీకరించి పార్టీ కేంద్ర కార్యాలయానికి అందజేస్తారు.ఈ మేరకు పివిఎస్ అప్పారావు నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులకు ధ్రువపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీషాదేవి



రాజవొమ్మంగి, జూన్ 26: కరాటే అనేది ఒక విలువైన ఆరోగ్యకరమైన విద్య అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. గంగవరం మండల కేంద్రంలో గల మండల విద్యావనరుల కేంద్రంలో కరాటే గురువులు సూరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం కరాటే గ్రేడింగ్ బెల్ట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు సిబ్బంది సాదర స్వాగతం పలికారు. అనంతరం సారపు గంగాభవాని అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కరాటే అనేది ఒక వ్యాయామం మాత్రమే కాదన్నారు. కరాటే ద్వారా ఆత్మ రక్షణ, మంచి వ్యాయామం, మంచి ఆరోగ్యం, మంచి క్రమశిక్షణ అలవాటు అవుతాయ న్నారు. కరాటే ద్వారా ఆత్మ రక్షణ, ఆత్మ విశ్వాసం, శారీరక దృఢత్వం, మంచి ఏకాగ్రత వస్తాయన్నారు. కేవలం కరాటే విద్యను యుద్ధ కళగా కాకుండా ప్రస్తుత సమాజానికి అత్యంత విలువైన ఒక విద్య గా భావించాలన్నారు. ఇప్పటికే బాలికలు, బాలురకు ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రతీ పాఠశాలలో ఒక కరాటే నేర్పే గురువును నియమించి కరాటే శిక్షణ తరగతులు నిర్వహించే అవకాశం కూడా విస్తృతమయ్యే అవకాశం ఉందన్నారు. కరాటేలో శిక్షణ పొందిన చిన్నారులు చేసిన కరాటే నైపుణ్యాన్ని చూసిన ఆమె ప్రశంసించారు. అలాగే హయాషి హా కరాటే పెడరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా శిక్షణ పొందిన ఆయా గ్రేడ్ లలో ఉత్తీర్ణులైన 34 మంది చిన్నారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఇంకా మరిన్ని బెల్ట్ లు సాధించాలని సూచించారు. ఆరోగ్యకర సమాజం అత్యంత ఆవశ్యకమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో గంగవరం జడ్పీటీసీ బేబీరత్నం, మాజీ సర్పంచ్ కలుముల అక్కమ్మ, వైస్ ఎంపీపీ కుంజం గంగా దేవి, యువజన విభాగం నాయకులు దిండి బాబీ నాగ మహేష్, సీనియర్ పాత్రికేయులు జయకృష్ణ, రమేష్, కరాటే గురువులు సూరిబాబు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తురక లక్ష్మణ రావు, కరాటే శిక్షకులు ఎల్లెం శివ , వల్లి వెంకట రమణ, పులిదిండి ప్రసాద్, పోలిశెట్టి అచ్యుత్, కుండ్లమహంతి స్వామిశివ, ఉపాధ్యాయులు కారం ప్రవీణ్ దొర, కోసు శ్రీనివాస్ దొర, సారపు కృష్ణ మూర్తి, ఎంఆర్సీ సిబ్బంది కోట్ల మంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ బి లో విద్యుత్ భద్రత పనులు... గ్రామ సర్పంచ్ హేరే కుమ్రా గంగారాం..

ఖానాపూర్ నియోజకవర్గం జూన్ 26;ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం నర్సాపూర్ బి మేజర్



గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం గ్రామాభివృద్ధిలో భాగంగా విద్యుత్ భద్రతకు సంబంధించిన పనులు చేపట్టారు. విద్యుత్ తీగలకు ఆనుకుని ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు, చీకటి ప్రాంతాల్లో ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ హేరే కుమ్రా గంగారాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలు తగ్గడంతో పాటు రాత్రి సమయంలో ప్రజలకు మెరుగైన వెలుతురు అందేలా చర్యలు తీసుకున్నారు. గ్రామంలో ప్రజలకు సౌకర్యాలు కల్పించడం, భద్రతను మెరుగుపరచడం గ్రామపంచాయతీ లక్ష్యమని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ హెల్పర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణలో వేగం పెంచాలి : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.



రాయదుర్గం జూన్ 26 ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రారంభమై 11 రోజులవుతున్నందున పార్టీ పరంగా బీఎల్ఏలు చురుగ్గా పనిచేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలాల వారీగా ఇప్పటి వరకు అప్లోడ్ చేసిన ఓటర్ల వివరాలను సమీక్షించి చదివి వినిపించారు. ఇప్పటికే మూడో వంతు అప్లోడ్ చేయాల్సి ఉండగా చాలామంది వెనుకబడ్డారన్నారు. ఇంకా సమయం ఉందనే భావన కనిపిస్తోందన్నారు. కొన్ని మండలాలు మరింతగా వెనుకబడి ఉన్నాయని, చురుకుగా పని చేయకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు తెలుగుదేశం పార్టీ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఓటు వేయాలనే ఆసక్తి ఉన్నా..! జాబితాలో పేరు లేకుంటే ప్రజాస్వామ్య హక్కు వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని గుర్తు చేశారు. ముందుగా వారి పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటర్ పేరును జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మరోసారి హెచ్చరించారు. కనీసం ఇప్పటి నుండి అయినా ఓటర్ల సవరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ఎప్పటికప్పుడు జాబితా అప్లోడ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త నేరుగా ఓటర్ల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను బలంగా వినిపించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారులు స్వయంగా కూటమికే ఓట్లు వేస్తారనే భావన సరైనది కాదన్నారు. ప్రజల కోసం మనం చేసిన అభివృద్ధి, మంచిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడితే వాటి ఫలితాలు ఇబ్బందికరంగా ఉంటాయని పదేపదే గుర్తు చేశారు. రాజకీయ కుట్రలపై అప్రమత్తత అవసరం వివిధ పార్టీల ముసుగులో ఉన్న కొంతమంది తెలుగుదేశం పార్టీకి ఇబ్బందులు కలిగించే ప్రయత్నాలు చేస్తున్నాయని, వాటిని సమర్థవంతంగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. రాయదుర్గం పట్టణంలో ఇటీవల కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన ఓ తెలుగుదేశం పార్టీ నాయకుడుపై జరిగిన దాడిని ఆయన ఈ సందర్భంగా ఉదాహరించారు. తనకు, తెలుగుదేశం పార్టీకి ఏమాత్రం సంబంధంలేని ఈ దాడిని కొందరు స్థానిక బిజెపి, వైసిపి, కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా టిడిపిని అప్రతిష్టపాలు చేయటానికి ప్రయత్నం చేశారని వివరించారు. వాస్తవంగా ముందునుంచి బిజెపిలో ఉన్న నాయకులతో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని మంచి సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. పార్టీ సిద్ధాంతం ప్రకారం వారంతా పని చేసుకుంటూ వెళ్తారన్నారు. అయితే గత ఐదేళ్లలో స్థానికంగా అనేక అక్రమాలకు పాల్పడి ఆతరువాత వేరే పార్టీ ముసుగు వేసుకున్న వారితోనే సమస్యలన్నారు. పార్టీ ప్రతిష్ట దెబ్బతిసేలా రాజకీయ శక్తులు కలిసి పనిచేస్తున్నాయని, ఇలాంటి విషయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇలాంటి రాజకీయ కుట్రలను గుర్తించి ఎప్పటికప్పుడు తిప్పి కొట్టకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు రాబోయే 2029 ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో బలంగా పనిచేయాలన్నారు. రాయదుర్గం కోటపై తెలుగుదేశం పార్టీ విజయపతాక కలకాలం వెలుగులీనేలా సమిష్టి కృషి చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి, కాలువ సన్నన్న, వన్నారెడ్డి, కురుబ హనుమంతు, క్లస్టర్ ఇంఛార్జిలు పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, మాజీ కౌన్సిలర్ టశీకశాల హనుమంతు, కడ్డిపూడి మహబూబ్ బాషా,పూజారి శివ,మాజీ కన్వీనర్ కురుబ గిరిమల్లప్ప, కావలి రవి,నాయకుల తిప్పేస్వామి,పోరాళ్ల ధనర్జున తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధికి పెట్టింది పేరు కూటమి సర్కార్. ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



రాజవొమ్మంగి, జూన్ 26 : అభివృద్ధి చేసే విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. అడ్డతీగల మండలం ధాన్యంపాలెం గ్రామంలో శుక్రవారం ఆమె మండల పార్టీ అధ్యక్షులు జె. వెంకట రమణారెడ్డి సౌజన్యంలో పిఐయు (ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ ) ద్వారా మంజూరు అయిన రోడ్డు నిర్మాణ పనులు కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు ధాన్యంపాలెం పంచాయతీ కూటమి శ్రేణులు భారీగా స్వాగతం పలికారు. అనంతరం పిఐయు శాఖ ద్వారా రూ;1.59 లక్షలతో నిర్మించబోయే బీటీ రోడ్డు , సంద్ర కాలువపై వంతెన నిర్మాణ పనులుకు సంప్రదాయ బద్ధంగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ధాన్యంపాలెం పంచాయతీ ప్రజల చిరకాల వాంఛ తీరే సమయం ఆసన్నమైందన్నారు. అలాగే గత సార్వత్రిక ఎన్నికల్లో ఈ పంచాయతీ నుండి మంచి మెజారిటీ కూడా ఇచ్చిన సందర్భాన్ని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం హయాంలో చాలా మట్టుకు అడ్డతీగల మండలంలో దుచ్చర్తి, తుంగమడుగుల, ధాన్యంపాలెం, చాపరాతి పాలెం, మట్లపాడు - బడడాం ఇలా పలు రహదారుల నిర్మాణాలను దాదాపు మూడొంతుల బిల్లులు తీసుకుని గుత్తేదారులు అర్ధాంతరంగా వదిలేసినట్లు పేర్కొన్నారు. వాటిపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఇక్కడ చేపట్టే పనులను కూటమి శ్రేణులు దగ్గరుండి పూర్తి నాణ్యతతో చేయించుకోవాలని సూచించారు. నిర్మాణ పనులు చేపట్టే పిఐయు శాఖ, గుత్తేదారులు సకాలంలో పూర్తి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానికులతో ముచ్చటించిన ఆమె ఇక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. సంద్ర కాలువ పై వంతెన, రహదారి నిర్మాణం కోసం మద్దేటి రమేష్ , జారగెడ్డ మాణిక్యాల రావు ఆధ్వర్యంలో జారగెడ్డ చిట్టిబాబు అడ్డతీగల కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. అలాగే కింటుకూరి క్రిష్ వసంత్, అనే విద్యార్థి కలెక్టర్ దృష్టిలో పెట్టడం జరిగింది. ఏది ఏమైనా సంయుక్త కార్యాచరణంతో సంద్ర కాలువపై వంతెన నిర్మాణం పూర్తి అవుతుండటం ఆనందదాయకమని ఆమె ప్రశంసలు కురిపించారు .పాఠశాల భవనం, పూర్తి చేస్తాము. చిన్న మునకనగెడ్డ గ్రామంలో కూలిపోయిన పాఠశాల భవనం, అంగన్వాడీ భవనాలు పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. అడ్డతీగల మండలంలో శుక్రవారం ఆమె ఆకస్మికంగా పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు ఆమె దృష్టిలో గ్రామస్తులు పెట్టగా స్పందించిన ఆమె పాఠశాల భవనం త్వరగా పూర్తి అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే పూర్తి అయిన అంగన్వాడీ భవనం నాణ్యతా లోపంతో ఉన్నట్లు గ్రామస్తులు తెలుపగా సంబంధిత అధికారులతో చరవాణీలో మాట్లాడి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. గృహ నిర్మాణాలు అందరికీ అందేలా చూస్తానన్నారు. ఈకార్యాక్రమంలో ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు జర్తా వెంకట రమణారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వంకా సతీష్, ఆడారి నాగబాబు, జజ్జువరపు శ్రీనివాస్ చౌదరి, వడ్డి రాంబాబు, యర్రంశెట్టి రత్నకుమారి, క్లస్టర్ ఇంచార్జి గుంజిగెడ్డ గంగరాజు,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, తెదేపా నాయకులు బీరా బాలయోగి, జారగెడ్డ మాణిక్యాలరావు, మద్దేటి రమేష్ బాబు, కురుసం శేఖర్, దెందుకూరి సాయిరాజ్, జారగెడ్డ బుజ్జిబాబు, అన్నం అబ్బాయిరెడ్డి, అలమండ నరేష్, ఈకా పాపారావు, నర్సి రవి కుమార్, దాని శివకుమార్, జనసేన నాయకులు తాటికొండ రాజేంద్ర, కర్రా నర్సన్న రెడ్డి, గోపి, మండల యువజన నాయకులు సాకేటి రాజా, సరిమండ ప్రసాద్, దాని లచ్చిరెడ్డి, నేబుల గంగరాజు, కెచ్చెల రాజమ్మ, బచ్చుల రాధాకృష్ణ, ఎస్. ప్రసాద్, మామిడి రామకృష్ణ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ ఆచారి అధిక సంఖ్యలో కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

